# 6

# యేసు అధికారము మరియు "క్రొత్త బయల్పాటులు"

పాత నిబంధన మన అధికారము కాదు. పాత నిబంధన కేవలము ఇశ్రాయేలీయుల కొరకు ఉద్దేశించబడినది, సమస్త ప్రజలకు కాదు, మరియు ఎన్నడు శాశ్వతమైనదిగా నుండుటకు ఉద్దేశించబడలేదు. ధర్మశాస్త్ర స్థానంలో యేసు యొక్క క్రొత్త నిబంధన ప్రవేశపెట్టబడెను మరియు ధర్మశాస్త్రము యిక ఎంత మాత్రమును ఎవ్వరికీ వర్తించదు.

ఇప్పుడు, దైవికమైన అధికారమును గూర్చి మరొక తగిన ప్రశ్నను మనము లేవనెత్తుదము. క్రొత్తనిబంధన వ్రాయబడినప్పటినుండి దేవుని దగ్గర నుండి బయల్పాటులు పొందుచున్నామని చెప్పుకొనుచున్న వారి సంగతేమిటి? క్రొత్త నిబంధన అపొస్తలులు మరియు ప్రవక్తలు నేరుగా పొందినటువంటి బయల్పాటులను పోలినటువంటి అదే రకమైన వాటినే మేము పొందితిమని కొందరు చెప్పుకొనుచున్నారు. మరికొందరు దేవుడు ఎట్లు దీనిని లేదా దానిని చేయుటకు తమ్మును నడిపించుచున్నాడో దానిని గూర్చి మాట్లాడుదురు. యింకను కొందరు క్రొత్త నిబంధనలో ఒక్క ఖచ్చితమైన బోధకు లోబడుటకు దేవుడు మనలను ఆశించుచున్నారని మనము "అనుకోము" ("భావించము") అని చెప్పుచు క్రొత్త బయల్పాటుకు సంబంధించిన నేరుగా పొందిన బయల్పాటులను గూర్చి కొన్ని ప్రతిపాదనలను సూటిగా చేయుదురు. క్రొత్త నిబంధనతో ప్రజలు విభేదించినప్పుడు; వారు దేవుని యొక్క అధికారమునకు లోబడుట లేదు; వారు దేవుని వాక్యం తీర్పు తీర్చు స్థానమును తీసుకొనుచున్నారు.

మనము ఈ "క్రొత్త బయల్పాటులను" వారి యొక్క యోగ్యతను నిర్ణయించుటకు ఒక్కొక్క దానిని ప్రత్యేకించి పరిశీలన చేయనక్కరలేదు, ఎందుచేతననగా ఇవన్నియు ఒకే విధమైన సమస్యను కలిగియున్నవి. క్రొత్త నిబంధన బోధకు ఒక క్రొత్త బోధ యేమియు చేర్చక పోయినట్లయితే, అప్పుడు దానికి హేతువేమి లేదు. ఒక బోధ క్రొత్తనిబంధన బోధతో సరిపడనిదిగా ఉన్నట్లయితే, అప్పుడు అది అబద్ధ బోధయైయున్నది. దేవుడు తననుతాను విభేదించునట్లు చేసుకొనినట్లయితే, అది ఆయన యొక్క స్వభావమును గూర్చి ఏమి తెలియజేయును? వాస్తవానికి, అపొస్తలుల కార్యములు 10:34, 35కు వ్యతిరేకముగా ఆయన పక్షపాతియై యున్నాడా? మనము ఎట్లు జీవించవలెనో దానికి సంబంధించి ఆయన విరుద్ధమైన ఆజ్ఞలను యిచ్చుచున్నట్లయితే, 1 కొరింథీయులకు 14:33కు విరుద్ధముగా, ఆయన అల్లరికి కర్తయై యుండలేదా? "క్రొత్త బయల్పాటులు" ఆమోద యోగ్యమైనట్లయితే, క్రొత్త నిబంధనను మనము నమ్మవచ్చునా? ప్రభువైన యేసు బయలుపరచిన చిత్తమును మరియు ఆయనతో నిరంతరము జీవించునట్లు ప్రతి చోట ఉన్న సమస్త ప్రజలు ఆయనను అనుసరించునట్లు ఆయన బోధను లేఖనములు కలిగియున్నవని ఎట్లు మనము వాటిని విశ్వసింతుము?

ప్రత్యేకించుకొన్న సందేశకుల ద్వారా యేసు యొక్క అధికార పూర్వకమైన సందేశము

వెల్లడి చేయబడెను. మరియు అన్నికాలముల కొరకై నమోదు చేయబడెను. యేసు అధికారము క్రొత్త నిబంధన కాలములో సంపూర్ణము మరియు శాశ్వతమైనదైయున్నట్టయితే, అప్పుడు, తరువాత చేర్చబడునవి అనవసరము.

## స్థిరపడిన సందేశము

క్రొత్త నిబంధన దేవుని వాక్యమై యున్నదని చెప్పబడుచున్నది. 2 తిమోతి 3:16, 17 నందు పౌలు ఈలాగు ప్రకటించెను, "దైవ జనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము, ఉపదేశించుటకును, ఖండి ంచుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది."[1]

మరొక చోట, పౌలు కూడ దేవుని దగ్గరనుండి బయల్పాటును పొందితినని చెప్పెను. మరియు అందుచేత పౌలు ఏమైతే బోధించెనో మరియు వ్రాసెనో పరిశుద్ధాత్మ ప్రేరేపణయై యున్నవి. మరియు అధికార పూర్వకమైనదై యున్నవి. ఆయన ఈలాగు చెప్పెను, "నేను ప్రకటించిన సువార్త మనుష్యుని యోచన ప్రకారమైనది కాదని మీకు తెలియజెప్పుచున్నాను. మనుష్యుని వలన దానిని నేను పొందలేదు. నాకెవడును దాని బోధింపనులేదు గాని యేసు క్రీస్తు బయలుపరచుటవలననే అది నాకు లభించినది" (గలతీయులకు 1:11, 12). అది ఏ ప్రక్రియచే సంభవించెనో ఆయన వివరించెను. "దేవుడు వాటిని తన ఆత్మవలన బయలు పరచియున్నాడు" (1 కొరింథీయులకు 2:10ఎ). కొన్ని వచనముల తరువాత, ప్రక్రియకు మరియు దేవుని బోధకు స్పందించుట అనగా అర్థము యేమైయున్నది అను రెండింటిని వివరించెను:

> దేవునివలన మనకు దయచేయబడిన వాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్ద నుండి వచ్చు ఆత్మను పొందియున్నాము. మనుష్య జ్ఞానము నేర్పు మాట లతో గాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము (1 కొరింథీయులకు 2:12, 13).

థెస్సలొనీకయలోనున్న విశ్వాసులు పౌలు యొక్క బోధను, "అది నిజముగా ఉన్నట్టు దేవుని వాక్యమని దానిని అంగీకరించితిరి" అని వారికి తన కృతజ్ఞతను వ్యక్తపరచెను (1 థెస్సలొనీకయులకు 2:13). ఎఫెసీయులకు 3:3–5నందు, ఈ లేఖన భాగమును మర్కొసారి ఆయన తెలియజేచెను, వ్రాసిన సంగతిని చదివిన యెడలు "క్రీస్తు మర్మమును గూర్చి ... గ్రహించుకొనగలరు" (4 వచనం) అని ఆయన ప్రకటించెను. అట్లు బయల్పాటును పొందినది తాను ఒక్కడను మాత్రమేకాదని, దేవుని "పరిశుద్ధులగు అపొస్తలులకును ప్రవక్తలకును" బయలుపరచబడెనని ఆయన చెప్పెను (5 వచనం).

క్రొత్త నిబంధన గ్రంథకర్తలు తాము ఏమైతే బోధించుచున్నారో అది దేవుని యొద్దనుండి వచ్చెనని విశ్వసించిరి. అయితే, ఎవ్వరైనను అట్లు ధైర్యముగా చెప్పుకొందురా. అట్లు చెప్పుకొన్న అనేకమైనవి అబద్ధములై యున్నవి, మరియు అనేక మారులు అవి అబద్ధములని బహిరంగం చేయబడెను. అప్పుడు, ఎందుకు మనము క్రొత్త నిబంధన చెప్పుకొనుచున్న వాటిని అధికార పూర్వకమైనవిగా అంగీకరించవలెను? యిది ఒక మంచి ప్రశ్న – మరియు క్రొత్త నిబంధన గ్రంథకర్తలు దానినుండి వెనుకకు దగ్గలేదు. హెబ్రీయులకు 2:1–4 వచనాలు

వారి సమాధానమును యిచ్చుచున్నవి:

> కావున మనము వినిన సంగతులను విడిచిపెట్టి కొట్టుకొని పోకుండునట్లు వాటియందు మరి విశేష జాగ్రత్త కలిగియుండవలెను. ఎందుకనగా దేవ దూతల ద్వారా పలుకబడిన వాక్యము స్థిరపరచబడినందున, ప్రతి అతిక్రమమును అవిధేయతయు న్యాయమైన ప్రతి ఫలము పొంది యుండగా! ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసినయెడల ఏలాగు తప్పించుకొందుము అట్టి రక్షణ ప్రభువు బోధించుటచేత ఆరంభమై, దేవుడు తన చిత్తానుసారముగా సూచకక్రియలుచేతను, మహాత్కార్యములచేతను, నానావిధములైన అద్భుతములచేతను వివిధములైన పరిశుద్ధాత్మ వరములను అనుగ్రహించుటచేతను, వారితోకూడ సాక్ష్యమిచ్చుచుండగా వినినవారిచేత మనకు దృఢపరచబడెను.

హెబ్రీ పత్రిక యొక్క గ్రంథకర్త యిలాగు చెప్పెను – పౌలు 1 కొరింథీయులకు 2:9–13–నందు చెప్పినట్టుగానే – తన సందేశము దేవుని దగ్గరనుండి వచ్చెను మరియు పరిశుద్ధాత్మచే దృఢపరచబడెను. ఎట్లు దృఢపరచబడెనో కూడ ఆయన చెప్పెను. ఆ సందేశమునకు "సూచక క్రియల చేతను, మహాత్కార్యముల చేతను, నానావిధ అద్భుతముల చేతను" దేవుడు ... సాక్ష్యమిచ్చెను (హెబ్రీయులకు 2:4; ASV).[2] మరికొన్ని పదములలో చెప్పుకొనిన యెడల దేవుని యొక్క ప్రమేయంచే మాత్రమే జరిగించిన క్రియల యొక్క ప్రతిఫలము నందు బోధ స్థిరపరచబడును. అట్టి క్రియలను చేయుటకు అనుమతించబడిన వ్యక్తులు సత్యవంతులైన దేవుని వర్తమానికులై యుందురని వాటిచే ఋజువు చేయబడిరి.[3] బోధకుడు నమ్మదగిన వాడయినట్టయితే, అతని బోధ మౌకికముగా లేదా రచనలో పేర్కొన్నప్పటికిని నమ్మదగినది. అందుచేత మనము క్రొత్తనిబంధనను దేవుని అధికార పూర్వకమైన వాక్యముగా అంగీకరించగలవు.

దేవుడు తన వాక్యమును గ్రంథస్థము చేసెనను సత్యము కీర్తించుటకు మరియు కృతజ్ఞతలు చెల్లించుటకు కారణమై యున్నది. గ్రంథస్థ రూపకము బోధయొక్క యోగ్యతకు తోడవును. మన సంబంధాలలో వ్రాత ప్రతికి ప్రజలు యిచ్చు ప్రాముఖ్యత యొక్క తీరును గూర్చి ఆలోచించుము. మనము ఒక ఒప్పందమును పూర్తి చేయవలెననినప్పుడు మరియు సాధ్యమైనంత స్థిరముగా చేయవలెననినప్పుడు, మనము "వ్రాత రూపకముగా పెట్టుదుము." అదేవిధముగా, వ్రాత రూపక ప్రతి మనము మరల మరల పఠించుటకు మనకు వీలు కలిగించును. మనకు వివరణ అవసరమైనప్పుడెల్లా మనము చదువుకొనగలము. దేవుడు యేమి ఆశించుచున్నాడో తెలుసుకొనుటకు, మన విశ్వాసమును నిర్ణయించుటకు, మరియు దేవుని అర్థము యేమైయున్నదో మనము మరింతగా నేర్చుకొనుచుండగా యెదుగుటకు, భేదములను పరిష్కరించుటకు క్రొత్త నిబంధన యొక్క శాశ్వతత్వము ఒక మార్గమును మనకు కలుగజేయును.

## శాశ్వతమైన మరియు బంధించు సందేశము

క్రొత్త నిబంధనను వ్రాత రూపకములో పెట్టిన క్రైస్తవులు యిది దేవుని చిట్ట చివరి సందేశము అని ఒప్పుకొనిరి. క్రీ.శ. మొదటి శతాబ్దము నుండి ప్రభువు తిరిగి వచ్చు వరకు విశ్వాసమునకు మరియు సంఘము యొక్క ఆచరణలకు ఆధారముగా తమ రచనలను పఠించవలెనని మరియు ఆచరించవలెనని వారు బోధించిరి.

దేవునిని సంతోషపరచుటకు ప్రజలు యెరుగవలసిన వాటినన్నిటిని దేవుడు దయ చేసెనను సత్యముతో పేతురు లేఖనముల యొక్క శాశ్వతత్వమును జత చేసెను (2 పేతురు 1:3, 4). క్రైస్తవులకు "మనలను పిలిచిన వాని గూర్చిన అనుభవ జ్ఞానమూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసిన వాటినన్నిటిని దయచేయును" (3 వచనం). ఈ సంగతులు యెరుగుటచే మనము "దైవ స్వభావమునందు" పాలివారమగుదుము, ఎందు చేతననగా మనము "దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ... తప్పించు" కొనెదము (4 వచనం). క్రైస్తవులకు "కావలసిన వాటినన్నిటిని" క్రీస్తు శకము మొదటి శతాబ్దమునందు పేతురు తన పత్రికను వ్రాసినప్పుడు ఉండెను.

యూదా తన పత్రిక చదువరులు అందరు యేకరీతిగా కలిగియున్న రక్షణను గూర్చి మాట్లాడెను – అది యేసు యొక్క క్రియ మరియు బోధయై యున్నది (17 వచనం చూడు). ఆయన సంఘమునకు, "పరిశుద్ధులకు *ఒక్క సారే* అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని" చెప్పెను (3 వచనం; నొక్కి చెప్పింది నాది).[4]

క్రైస్తవులందరు ఎట్లు జీవించవలెనో వాటికి ఆవశ్యకమైన బోధలన్నింటిని దేవుని యొద్దనుండి పొందియున్నారని క్రొత్తనిబంధన గ్రంథకర్తలందరు విశ్వసించిరి. అందుచేతనే శిష్యులు ఆ బోధకు నమ్మకంగా ఉండవలెనని నొక్కి చెప్పారు. పౌలు తిమోతిని ఈలాగు హెచ్చరించెను,

> ఎవడైనను మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క హితవాక్యములను దైవభక్తికి అనుగుణమైన బోధను అంగీకరింపక, భిన్నమైన బోధనుపదేశించినయెడల, వాడేమియు ఎరుగక తర్కములను గూర్చియు వాగ్వాదములను గూర్చియు వ్యర్థముగా ప్రయాసపడుచు గర్వాంధుడగును. వీటి మూలముగా అసూయ కలహము దూషణలు దురనుమానములును, చెడిపోయిన మనస్సు కలిగి సత్యహీనులై దైవభక్తికి లాభసాధనమనుకొని మనుష్యుల వ్యర్థవివాదములను కలుగుచున్నవి (1 తిమోతి 6:3–5).

తిమోతికిచ్చిన తన చివరి హెచ్చరికయందు, ఆయన ఈలాగు వ్రాసెను,

> దేవుని యెదుటను సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తుయేసు ఎదుటను, ఆయన ప్రత్యక్షతతోడు ఆయన రాజ్యము తోడు, నేను ఆనబెట్టి చెప్పునదేమనగా వాక్యమును ప్రకటించుము, సమయమందును అసమయమందును ప్రయాసపడుము. సంపూర్ణమైన దీర్ఘ శాంతముతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము బుద్ధిచెప్పుము ఎందుకనగా జనులు హితబోధను సహింపక దురద చెవుల గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగుచేసికొని, సత్యమునకు చెవినియ్యక కల్పనా కథలవైపునకు తిరుగు కాలము వచ్చును (2 తిమోతి 4:1–4).

పౌలు తన బోధ యొక్క సంపూర్ణత్వము మరియు శాశ్వతత్వమునందు విశ్వసించెను. అందుచేతనే గలతీయులు భిన్నమైన బోధతట్టు తిరిగిపోవుచున్నప్పుడు ఆయన ప్రమాదమును గూర్చి హెచ్చరించెను:

> క్రీస్తు కృపను బట్టి మిమ్మును పిలిచిన వానిని విడిచి, భిన్నమైన సువార్తతట్టుకు మీరింత త్వరగా తిరిగి పోవుట చూడగా నాకాశ్చర్యమగుచున్నది. అది మరియొక సువార్త కాదు గాని, క్రీస్తు సువార్తను చెరుపగోరి మిమ్మును కలవరపరచువారు కొందరున్నారు. మేము

మీకు ప్రకటించిన సువార్తను గాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించినయెడల అతడు శాపగ్రస్తుడవును గాక, మేమిది వరకే చెప్పిన ప్రకారమిప్పుడును మరల చెప్పుచున్నాము; మీరు అంగీకరించిన సువార్త గాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించినయెడల వాడు శాపగ్రస్తుడవును గాక (గలతీయులకు 1:6-9).

## చివరి సందేశము

క్రొత్త నిబంధనలో దేవుడిచ్చిన బోధలున్నాయని దానిని వ్రాసిన మానవ రచయితలు నమ్మిరి. అట్లు చెప్పువాటిని అద్భుత క్రియలయందు దేవుని సాక్ష్యముచే వారు అట్లు చేయగల శక్తిమంతులని అధికారపూర్వముగా అంగీకరించబడెను. అదే గ్రంథకర్తలు, వారు వ్రాయుచున్న క్రీస్తు శకము మొదటి శతాబ్ద కాలమునందు, ఏమి విశ్వసించవలెనో మరియు ఎట్లు జీవించవలెనో యెరుగుటకు అవసరమైన సమస్తమును దేవుడు వెల్లడి పరచెనని చెప్పిరి. ఆయనను వెంబడించుటకు ఆసక్తిగలవారు ఆ బోధకు అనగా క్రొత్త నిబంధనలో బయలు పరచిన బోధకు, దేవునినుండి వచ్చిన చివరి బయల్పాటుకు విధేయులై యుండవలెనని ఆశించబడింది.

దేవుని యొద్ద నుండి వచ్చెనని చెప్పుకొను ఎటువంటి ఆధునిక బయల్పాటుయైనను ఈ బోధల యొక్క వెలుగులో పరిశీలన చేయబడవలెను. మనము దేనినైనను పరిశీలన చేయుటకు ముందు, మనము సత్యము యొక్క ప్రాథమికమైన స్వభావమును అర్థము చేసుకోవలెను. పరస్పర విరుద్ధమైన యీ రెండు బోధలు ఏక కాలములో సత్యములై యుండవు, అవి అసత్యములైనను సరే. కూడికలకు సంబంధించిన తేలికైన ఈ నీ రెండు సమస్యలను గమనింపుము: “2+2=3”; “2+2=5.” “3” మరియు “5” ఈ రెండును పరస్పర విరుద్ధ జవాబులై ఉంటుండగా, రెండును సత్యము కావు. ఈ జవాబులో రెండను అసత్యము; “2+2=4” అనునది సరియైన లెక్కల సత్యమైయున్నది.

మరొక ఉదాహరణను గమనించితే, ఎవరో ఒకరు ఈలాగు చెప్పారనుకోండి, “వర్షము వచ్చుచున్నది.” యిక్కడ విషయము ఏమైయున్నదనగా, వర్షము కురియుచున్నది లేదా వర్షము కురియుట లేదు, మరియు మనము యేమి జరుగుచున్నదో తెలిసికొనుటకు ఆకాశము వైపు చూతుము. ఒకేచోట ఒకే సమయంలో వర్షము కురియదు మరియు వర్షము కురియును అనేది ఉండదు. ఒకే సమయంలో వర్షము కురియుచున్నది మరియు వర్షము కురియుట లేదు అని చెప్పుకొను వానిని జ్ఞానము లేనివాడని కనీసము ఒక చిన్న పిల్లవాడైనను కనుగొనును.[5]

సత్యమునకు సంబంధించిన ఈ ప్రాథమికమైన సూత్రము క్రొత్తనిబంధనతో విభేదించు ఆధునిక బయల్పాటులు అని చెప్పుకొనుచున్నది ఎందుకు సత్యము కావో మనము అర్థము చేసుకొనుటకు సహాయము చేయును. యేసు సత్యమై యున్నాడు (యోహాను 14:6), సత్యమును బోధించెను (యోహాను 8:32) మరియు సత్యముచే మనలను ప్రతిష్ఠించును (యోహాను 17:17) క్రొత్త నిబంధన ఆయన బోధయై యుంటుండగా, అది సత్యమును కూడ బోధించును (గలతీయులకు 4:16; ఎఫెసీయులకు 1:13; 4:15; 5:9; కొలస్సీయులకు 1:5, 6 చూడు). దేవుడు మనలను గజిబిజి (confuse) చేయవలెననుకొనుటలేదని మనుము యెరుగుదుము (1 కొరింథీయులకు 14:33), అయితే మనము సత్యమును నేర్చుకొనవలెనని మరియు రక్షింపబడవలెనని కోరుచున్నాడు (2 థెస్సలొనీకయులకు 2:10; 1 తిమోతి 2:4).

ఎవరైనను క్రొత్త నిబంధనతో విభేదించు మాట (statement) ఏమైనను చెప్పినట్టయితే అతని యొక్క మాట దేవునినుండి అతనికి వచ్చిన బయల్పాటుగా చెప్పుకొనినను సరే – అతడు సత్యము చెప్పుటలేదని మనము యెరుగుదము. పరస్పర విరుద్ధమైన సమాధానములు సత్యము కానేరవు, మరియు అతడు క్రొత్త నిబంధన బోధతో విభేదించుచున్నాడు. అంతిమ అధికారము "ఒక్కసారే అప్పగింపబడినది" (యూదా 3).

ఈ విధముగా, ఎటువంటి "ఆధునిక కాలంనాటి బయల్పాటులనైనా" మనం పరీక్షించవచ్చును. మనము మొదటిగా బయల్పాటని చెప్పబడుచున్నది క్రొత్తనిబంధన బోధతో సరిపోవుచున్నాదా లేదా అని అడుగవలెను. జవాబు లేదు అయినట్లయితే, అప్పుడు ఆ క్రొత్త బయల్పాటును పొందియున్నాడని చెప్పుకొనుచున్న వ్యక్తిని ఎట్లు మరియు ఎందుకు ప్రభువు వాగ్దానమును లేదా స్వభావము మార్చు కొనెను అనే విషయమును వివరించవలెనని తప్పక అడుగవలెను. క్రొత్త నిబంధన ప్రభువు బయల్పాటు యొక్క అంతిమ ఉపదేశమును తెలియజేయుచుండగా, మరియు దేవుడు మార్చుకొనడు గనుక (హెబ్రీయులకు 13:8 చూడు), క్రొత్త నిబంధనతో విభేదించుచున్నది ఏ బోధయైనా *తప్పక* అసత్యము అని మనము యెరుగుదుము. అయితే క్రొత్త నిబంధనతో వ్యతిరేకించని బయల్పాటని చెప్పుకొనుచున్నచో యేమైయున్నట్లు? అప్పుడు మనము అది నిజముగా క్రొత్త బయల్పాటై యున్నదా లేదా అని తప్పక అడుగవలెను. అది భిన్నమైనది కాకపోతే, అప్పుడు అది అనవసరమైనది. మనకు అవసరమైనదంతయు బైబిలై యున్నది.

## ముగింపు

మనము దేవునిని ఆరాధించుటలో ఆయనకు ఏమి అవసరమో లేదా జీవితము యొక్క ఏ యితర సందర్భములలో యేమి అవసరమో – దానికి సంబంధించి – కేవలము ఆయన మనకు దానిని బయలుపరచినట్లయితే మనము యెరుగగలము (ద్వితీయోపదేశకాండము 29:29 చూడు). ఎందుచేతననగా, ఆయన ప్రభువు మరియు క్రీస్తుయై యున్నాడు. సంఘము ఏమి బోధించవలెను మరియు ఏమి చేయవలెను నిర్ణయించుటకై సర్వ అధికారము యేసునకు ఇవ్వబడెను. ఆయన యొక్క అధికారపూర్వకమైన ఉపదేశమును ఆయన ఎంపిక చేసుకొన్న సందేశకులకు యియ్యబడెను, మరియు పరిశుద్ధాత్మను వారిపైకి పంపించుటచే వారు యేమైతే బోధించిరో అవి ప్రామాణికమని ఆయన హామి ఇచ్చెను. వారి బోధ లిఖితము చేయబడెను మరియు ఆ రచనల సంపుటలు క్రొత్త నిబంధనగా సేకరించబడినవి. లేఖనములు పాపము మరియు రక్షణను గూర్చిన దేవుని అంతిమ మాటలను కలిగియున్నవి, మరియు లేఖనములలో మనము కనుగొను బోధను అనుసరించుట ద్వారా ఆయనను మనము పూర్తిగా విశ్వసించగలము.

దేవుని సత్యము కొరకైన పరిశోధనలో మనకు ఎటువంటి యితర బోధ లేదా బోధకుడు అవసరము లేదు. క్రీస్తు మోషేకంటె శ్రేష్ఠుడు మరియు ధర్మశాస్త్రము స్థానంలో క్రొత్త నిబంధననిచ్చెను. ఆయన బోధ క్రొత్త బంధన కాలమునందు సంపూర్ణముగా వెల్లడి చేయబడెను మరియు ఎటువంటి ఇతర బోధచే అనుబంధముగా చేర్చబడనవసరము లేదు. జీవపు మాటలు కొరకు మరియు రక్షణ మాటల కొరకు మనము ఆయన తట్టు మాత్రమే తిరుగవలెను.

ఈ సంగతులు విశ్వాసము మరియు ఆచరణ యొక్క ప్రశ్న కొరకైన సహజ అధికారమును స్థాపించుటకు సంబంధించిన సంగతుల యొక్క కేంద్రమైయున్నది. ఎందుచేతననగా వారు ఎంత తరచుగా పఠించవలసి యున్నదో అంతగా పఠించలేదు. క్రైస్తవ బోధకులు, వారు అర్థము చేసుకోని విశ్వాసమును, వెల్లడి చేయు నిర్ణయమును తీసుకొనుటకు సిద్ధపరచబడనటువంటి ప్రజలకు విడిచిపెట్టుచున్నారు.

మనము విశ్వాసమువలన నడుచుకొనవలెను, అయితే అది సరియైన పునాదిపై ఆధారపడినదై, తప్పక తెలియబడవలసినదై ఉన్నది. పౌలు ప్రకారము, ఆ పునాది "క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై ఉండగా అపొస్తలులును ప్రవక్తలును" వేసిన పునాదియై యున్నది. ఆ పునాది పై సంఘం – విశ్వసించుదానంతటిని మరియు చేయువాటినంతటిని – కట్టవలెను (ఎఫెసీయులకు 2:20–22). మనము విశ్వాసమువలన నడుతమని నిర్ణయించుకొనినప్పుడు, మరియు ప్రత్యేకించి విశ్వాసముచే ఆరాధించుటకు నిర్ణయించుకొనినప్పుడు, మనము అన్నిటికంటె ప్రాముఖ్యమైనదైన ఈ పునాదిని అశ్రద్ధ చేయకుండునట్లు మనము జాగ్రత్తగా నుందుము.

---

సూచనలు

[1]కొందరు ఈ లేఖన భాగమును క్రొత్త నిబంధన పరిశుద్ధాత్మ ప్రేరేపణవలన కలిగినదనుకొనుటకు ఆధారముగా ఉపయోగించుటకు అభ్యంతరము చెప్పుదురు. పౌలు ప్రత్యేకించి క్రొత్త నిబంధనను గూర్చి మాట్లాడుట లేదు. యిది తిమోతి యొక్క యౌవనకాలంలో వ్రాయబడక యుండుట మరియు పౌలు 2 తిమోతి పత్రికను వ్రాసినప్పుడు పూర్తిగావించబడలేదు. యింకా, దేవునివలన అనుగ్రహింపబడిన లేఖనములు అని ఋజువు చేయగల ఏ వ్రాతలకైన పౌలు చెప్పినది వర్తించును. శరీరములో ఉన్న దైవమైన యేసు బోధలు ఆయన ప్రత్యేకించుకొన్న వర్తమానికులకు ఏ ప్రక్రియ ద్వారా అప్పగించబడెనో చూపుట ద్వారా ఈ విషయమునే క్రొత్త నిబంధన అర్థించెను. అప్పుడు ఈ వర్తమానికులు యితరులకు మౌఖికంగా మరియు లిఖిత పూర్వకముగా అందచేసిరి. మనము యిప్పుడు వారి యొక్క రచనలను చదువునప్పుడు, దేవుని దగ్గరనుండి వచ్చిన రచనను మనము చదువుచున్నాము. ఈ కారణముచే లేఖనములు ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా మనలను సిద్ధము చేయగల శక్తిగలవై యున్నవి. [2]"అద్భుతములు" అను పదము కొరకై క్రొత్త నిబంధనయందు తరుచుగా వాడబడిన గ్రీకు పదములను ASV (1901) సరిగా అనువాదము చేసెను. ఈ పదాలు ఏవనగా, "సూచిక క్రియలు" (*semeion*; గ్రీకు), "అద్భుతాలు" (*teras*; గ్రీకు క్రొత్త నిబంధనలో ఎప్పుడును బహు వచనముగాను మరియు మిగతా రెండు పదములలో ఏదో ఒక దానితో తరుచుగా ఉపయోగించబడెను), మరియు "శక్తులు" (*dunamis*). (యోహాను తను వ్రాసిన సువార్తలో తరచుగా నాల్గవ పదము, "క్రియలు" [*ergon*].) Josh McDowell మరియు Bill Wilson ఈ విధముగా గమనించిరి, "బైబిలు ఈ సంఘటనలన్నింటిని 'శక్తి యొక్క క్రియలు' మరియు 'ధ్రువీకరించిన సూచక క్రియలు' అని తేలికగా వివరించెను. ఇది సమస్త విధములైన అప్రధాన్యమైన చిన్న చిన్న తత్వ కథలను మానివేసెను మరియు చారిత్రిక ఋజువుల యొద్దకు తీసుకొని వెళ్ళెను." వారు "అద్భతమునకు" ఈ నిర్వచనమును ప్రతిపాదించిరి! "ఒక ప్రాముఖ్యమైన లేదా అరుదుగా జరుగు క్రియ." అది వాస్తవ సంఘటనను సూచించును. (Josh McDowell and Bill Wilson, *He Walked Among Us: Evidence for the Historical Jesus* [San Bernadino, Calif: Here's Life Publishers, 1988], 206-64). [3]చారిత్రిక ఆధారము మానవాతీతమైన శక్తినుండి పుట్టుకొనివచ్చినదను క్రియను తెలియజేయుచున్నట్లయితే, అప్పుడు దానిని అట్టిదిగా అంగీకరించవలెను. "అద్భుతములు ఇంద్రియములతో గ్రహించదగిన వైనట్టుయితే, సాక్ష్యము చెప్పు సంఘటనలుగా అగును. అవి వివరనాత్మకముగా చెప్పదగినట్టయితే, అప్పుడు సంఘటన యొక్క ఋజువు కొరకై అదే యోగ్యతతో నమోదు చేయబడిన సాక్షమై యుండును, ... ప్రపంచ మందున్న వేలాది న్యాయ స్థానములో న్యాయ ప్రక్రియ, అదే విధముగా విజ్ఞాన శాస్త్ర పరమైన చారిత్రిక సంఘటనగా నుండును, మౌఖికమైన లేదా లిఖిత పూర్వకమైన మాటచే నమ్మదగిన సాక్ష్యము అను ఆధారములపై నిర్వర్తించబడును. ఋజువు నిమిత్తమై న్యాయ స్థానములు నేరము చూచిన వ్యక్తి యొక్క సాక్ష్యమును న్యాయస్థానము చూచినట్లుగా సాక్ష్యము యొక్క యోగ్యత విషయంలో అనుమానము లేకపోయిన యెడల పరిగనించును. యింకను, ... ఒక సంఘటన నమ్మదగినదిగా లిఖిత పూర్వకముగా నమోదు చేయబడదు. కేవలము కాలగమనముచే ఆ ప్రతి యొక్క యోగ్యత ఏమాత్రము

మార్పు చేయబడదు. లాజరు లేపబడుటను వాస్తవమునకు యోహాను చూచి, ఆయనచే విశ్వాస సహితముగా యింకా జ్ఞాపకం ఉండగానే మరియు మనశ్శక్తి మంచిగావున్నప్పుడే నమోదు చేయబడినట్లయితే, రుజువు కొరకై ఉద్దేశించినప్పుడు, మనము అక్కడనుండి మరియు దానిని చూచినట్టుగా ఇప్పుడు ఆలాగే ఉండును" (Bernard L. Ramm, *Protestant Christian Evidences: A Textbook of the Evidences of the Truthfulness of the Christian Faith for Conservative Protestants* [Chicago: Moody Press, 1953], 140-41). [4]"అప్పగింపబడిన" అను పదమునకు గ్రీకు పదము *paradidomi* అనగా "అప్పగించు, జారీచేయు, అప్పజెప్పు" అర్థము (Walter Bauer, *A Greek - English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 3d ed., rev. and ed. Frederick William Danker [Chicago: University of Chicago Press, 2000], 761). ఇదే గ్రీకు పదము, "ఆచారములు" అని కూడా అనువదించబడెను. క్రొత్త నిబంధనలో క్రీస్తును గూర్చి లేదా క్రీస్తు బోధను యితరులకు అప్పగించుటను గూర్చి తెలుపుటకు వివిధ రూపములయందు ఉపయోగించబడెను. (లూకా 1:2; 1 కొరింథీయులకు 11:2, 23; 15:3; 2 థెస్సలొనీకయులకు 2:15; 3:6 చూడు.) [5]నేడు అనేకులు సత్యము యొక్క ఆధారములను పరిశీలించుటను గూర్చి మరియు ఎట్లు దానిని ఎరుగవలెననుటను గూర్చి ఆలోచన చెయుట లేదు. సత్యమును కనుగొనుటను గూర్చిన ఎటువంటి ప్రయత్నంతోనైనను, చర్చిలో పాల్గొనువారందరు చర్చించు ముఖ్య అంశములను గూర్చి తప్పక ఒక నిర్ణయమునకు రావలెను. (వర్షమును గూర్చిన చర్చలో, యిరు గుంపులు వర్షము అనగానేమిటి అను దానిపై ఒకే నిర్ణయమునకు రావలెను.) అదేవిధముగా "వాస్తవము" అను పదమునకు మరొక పదము "సత్యము" అని తెలిసికొనుట కూడ ప్రాముఖ్యమైయున్నది మరియు వాస్తవము (కాబట్టి సత్యము) కొన్ని సార్లు మారును. కొన్ని సార్లు వర్షము పడుతుంది, మరియు కొన్నిసార్లు సూర్యుడు ప్రకాశించుచున్నాడు అనేది వాస్తవము. ఈ రెండు వాస్తవములు ఒకే సమయములో ఒకే చోట సాధారణముగా సంభవించవు. అయినప్పట్టికి, అన్ని వాస్తవములు వర్షము వలె, వచ్చి పోవునవిగా ఉండవని మనము ఒప్పుకొనవలెను. ఎవరు యేమి ఆలోచన చేసినప్పటికి 2+2=4కు సరియైన సమాధానము ఎల్లప్పుడు "4." క్రొత్త నిబంధనలోని యేసు యొక్క బోధ వర్షము పోలిన దానివలె కంటె, "2+2" వలె నుండును. మనము సత్యమును గ్రహించెదమని యేసు చెప్పెను (యోహాను 8:32).